నమస్తే తెలంగాణ
నల్లగొండ, శుక్రవారం 31 మే 2024
FRIDAY, MAY 31, 2024

సబ్సిడీపై పంపిణీకి జీలుగు విత్తనాలు సిద్ధం

• ఏడీఏ రాజగోపాలరావు

కోదాడ రూరల్ : కోదాడ పీఏసీఎస్‌లో విత్తనాలను రైతులకు అందిస్తున్న ఏడీఏ రాజగోపాల్‌రావు, ఏఓ రజని

కోదాడ రూరల్, మే 30 : రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకుడు మూర్తి రాజగోపాల్ రావు తెలిపారు. గురువారం మండల పరిధిలోని కాపుగల్లు, కోదాడ వ్యవసాయ సహకారం సంఘం గోడౌన్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. అవసరమైన రైతులు తమ పాస్‌బుక్కు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో ఏఈఓలను సంప్రదించాలన్నారు. 30 కేజీల బస్తా ధర రూ.2,790 కాగా సబ్సిడీ రూ.1,674 పోను, రూ.1,116 చెల్లిస్తే సరిపోతుందన్నారు. కార్యక్రమంలో ఏఓ రజని, సొసైటీ సీఈఓలు వెంకటేశ్వర్లు, జానీమియా, రైతులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఎరువులు, విత్తనాలనే విక్రయించాలి : ఏఓ శ్రీనివాస్

మఠంపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గించవద్దని, నాణ్యమైన ఎరువులు, విత్తనాలనే వారికి విక్రయించాలని మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ అన్నారు. మఠంపల్లి రైతు వేదికలో విత్తన డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఫర్టిలైజర్ల డీలర్లందరూ తప్పకుండా ప్రభుత్వం జారీ చేసిన లైసెన్స్‌లను ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు బిల్ రసీదును తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. అధిక ధరలు, నిషేధిత పత్తి విత్తనాలు, నకిలీ విత్తనాలను అమ్మినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఏఈఓలు భవన్, ఝాన్సీ, శ్రావ్య పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు చేయాలి

• కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

పరీక్ష నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, మే 30 : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ జూన్ 9న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. జూన్ 9న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే పరీక్షను ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష మెటీరియల్‌ను స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్ష కేంద్రాలకు, పరీక్ష అనంతరం స్ట్రాంగ్ రూమ్‌కు తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సూర్యాపేటలో 32 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 9,745 మంది అభ్యర్థులు పరీక్ష రాయడం జరుగుందన్నారు. ఉదయం 10.15 గంటల తర్వాత అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు వెళ్లేందుకు అనుమతించడం జరుగదని చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. నిరంతర విద్యుత్, తాగునీరు, టాయిలెట్స్ ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్, షూ వేసుకు వచ్చే వారిని అనుమతించరన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. అనంతరం జూన్ 3 నుంచి 19 వరకు చేపట్టే బడి బాట బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రియాంక, అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఆర్డీఓ వేణుమాధవ్, డీఈఓ అశోక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా తాగునీరు సరఫరా చేయాలి

• కోదాడ నీటి సమస్యపై అదనపు కలెక్టర్ ప్రియాంక సమీక్ష

సూర్యాపేట, మే 30 : తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. గురువారం కోదాడ పట్టణ తాగునీటి సమస్యపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో కోదాడ పట్టణానికి అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ.25.8 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. భవిషత్‌లో తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. పనులు జరిగే సమయంలో సాంకేతిక సమస్య రాకుండా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనులను పరిశీలించి నివేదిక అందించాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ అప్పారావు, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మిషన్ భగీరథ ఎస్‌ఈ వెంకటేశ్వర్లు, డి.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నాగారం, మే 30 : మండలంలోని పేరబోయినగూడెం బిక్కేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పి.వెంకట్‌రెడ్డి తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. పేరబోయినగూడెం గ్రామ సమీపంలోని బిక్కేరు వాగు నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా బుధవారం రాత్రి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసి, డ్రైవర్, ఓనర్‌పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గుట్కా అమ్మకాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విశ్రాంత ఉద్యోగులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాస్‌రావు

విశ్రాంత ఉద్యోగులు ఒంటరిగా గడుపొద్దు

• కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల

కోదాడ టౌన్, మే 30 : విశ్రాంత ఉద్యోగులు ఇంటి వద్ద ఉండి ఒంటరిగా గడుపొద్దని, సంఘ కార్యాలయంలో సభ్యులందరితో ఆనందంగా ఆట, పాటలతో గడుపాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం పట్టణంలోని సంఘ భవనంలో కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాస్‌రావు అధ్యక్షతన మే నెలలో జరుపుకొనే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంటరిగా, దిగాలుగా ఉంటే వ్యాధులు చుట్టుముట్టి వృద్ధాప్యంలో వేదిస్తాయన్నారు. కావునా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సంఘ కార్యాలయానికి వచ్చి ఇక్కడ జరిగే సంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటపాటల్లో పాల్గొనడం వల్ల బాధలన్నీ మర్చిపోయి తోటి వారితో సంతోషంగా ఉంటే వ్యాధులు దరిచేరవని ఆయుష్షు కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, లక్ష్మీనరసయ్య, బొల్లు రాంబాబు, వెంకటేశ్వర్‌రావు, పొట్ట జగన్మోహన్‌రావు, గడ్డం లక్ష్మీనరసయ్య, విద్యాసాగర్, అమృతారెడ్డి, ఖలీల్, అహ్మద్, భ్రమరాంబ, శోభ పాల్గొన్నారు.

మందుబాబులకు అడ్డాగా క్రీడా మైదానం

• క్రీడాకారులు, వాకర్స్‌కు ఇబ్బందులు

స్టేడియంలో విచ్చలవిడిగా పడిఉన్న మద్యం బాటిళ్లను ఏరుతున్న వ్యక్తి

తుంగతుర్తి, మే 30 : మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో మందురాయుళ్లకు అడ్డాగా మారింది. రాత్రి వేళల్లో మైదానంలో గుంపులుగా చేరి మద్యం సేవించి బాటిల్స్ అక్కడే వదిలి వెళ్లడం, మత్తులో పగులగొట్టడం చేస్తున్నారు. ఇటీవలే మైదానాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రంగా మార్చడంతో రైతులు రాళ్లను తీసుకువచ్చి వదిలివేశారు. దాంతో మైదానంలో ఎక్కడా చూసినా మద్యం బాటిళ్లు, రాళ్లు దర్శనమిస్తుండడంతో మార్నింగ్ వాకర్స్, క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళ నిఘా పెంచి నివారణ చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

సూర్యాపేట మార్కెట్‌లో చిరు ధాన్యాలకు మంచి ధర

బొడ్రాయిబజార్, మే 30 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కు రైతులు తీసుకొస్తున్న చిరు ధాన్యాలకు అధిక ధరలు పలుకుతున్నాయి. గురువారం మార్కెట్‌కు తీసుకొచ్చిన కంది పంటకు అత్యధికంగా క్వింటాకు రూ.12,152, మినుములకు రూ.9,140 ధర పలికింది.

మార్కెట్‌కు వచ్చిన కందులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
KOPPURAPU RAMAKRISHNA REDDY ALIAS KOPPURAPU RAMAKRISHNA, S/o. Ram Reddy, H.No. 12-6-113, Alkapuri Colony, Nalgonda Town and (Dist.). I hereby declare and confirm that My Name "KOPPURAPU RAMAKRISHNA REDDY" and "KOPPURAPU RAMAKRISHNA" both Names belongs to one and the same person only therefore me.

CHANGE OF NAME
I MUSKE LAXMI W/O. ANUGU RAMACHANDRA REDDY (OLD NAME) R/O.H.NO.2-81, KANCHANAPALLY VILLAGE, NALGONDA MANDAL, NALGONDA DISTRICT. TELANGANA STATE. I HAVE CHANGED MY NAME AS LAKSHMI ANUGU W/O. ANUGU RAMACHANDRA REDDY (NEW NAME)

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

• డీఎంహెచ్‌ఓ కోటాచలం

ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి కోటాచలం

నడిగూడెం, మే 30 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్యాధికారి కోటాచలం సిబ్బందికి సూచించారు. గురువారం నడిగూడెం ప్రభుత్వ వైద్యశాలను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. వైద్య సిబ్బంది ఆస్పత్రికి వచ్చే రోగులతో మర్యాదగా నడుచుకోవాలన్నారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విద్యాసాగర్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా మీడియా అధికారి అంజయ్య, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి కిరణ్‌కుమార్ ఉన్నారు.

మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ఆర్థిక సాయం

తుంగతుర్తి, మే 30 : మండలంలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బాలగాని మల్లయ్య (45) ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి చనిపోయాడు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రూ.10 వేల ఆర్థిక సాయం పంపగా బీఆర్ఎస్ మండల నాయకులు గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు, తెడ్డు హరిబాబు, బర్ల సోమన్న, వెంకన్న పాల్గొన్నారు.

నేరేడుచర్ల రామాలయంలో మండల పూజా మహోత్సవం

నేరేడుచర్ల : కోదండ రామాలయంలో అభిషేకానికి కలశాలు తీసుకెళ్తున్న భక్తులు

నేరేడుచర్ల, మే 30 : పట్టణంలోని కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం జరిగి 40 రోజులు పూర్తి అయిన సందర్భంగా గురువారం మండల పూజా మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చి సహకరించిన దాతలకు జ్ఞాపిక అందజేసి శాలువాలతో సత్కరించారు. భక్తులకు ఆలయ కమిటీ అన్నదానం చేసింది. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

బండమీది చందుపట్లలో బొడ్రాయి వార్షికోత్సవం

చివ్వెంల : మండలంలోని బండమీది చందుపట్లలో బొడ్రాయి వార్షికోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి అనంతుల మధు, చినవెంకన్న, కొలికపంగు వాసు, కోడి రవి, చెరుకు నగేశ్, పాషా, గణేశ్ పాల్గొన్నారు.

జూన్ 1న ఉండ్రుగొండలో హనుమాన్ చాలీసా పారాయణం

మండలంలోని ఉండ్రుగొండ గిరిదుర్గంలో గల లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో హనుమాన్ జయంతి సందర్భంగా జూన్ 1న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, హనుమాభిషేకం, నాగవల్లి దళార్చన నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. పుష్పయాగంలో పాల్గొనదలచిన దంపతులు రూ.1,116 చెల్లించి సాంప్రదాయ వస్త్రాలతో రావాలని పేర్కొన్నారు.

జిల్లా కేంద్రంలోని శ్రీరామ్‌నగర్‌లో..

బొడ్రాయిబజార్ : జిల్లా కేంద్రంలోని శ్రీరామ్‌నగర్ విజయాంజనేయస్వామి దేవాలయంలో జూన్ 1న హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాలయ అధ్యక్షుడు మండల్‌రెడ్డి కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ప్రభాకర్, కోశాధికారి యలమద్ది అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 108 మంది భక్తులతో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

సాయి మందిరంలో అన్నదానం

కోదాడ రూరల్ : మండల పరిధి నల్లబండగూడెం శివారు రామాపురం క్రాస్‌రోడ్ సమీపంలో గల సాయి మందిరంలో పట్టణానికి చెందిన దాత మేకల వెంకట్రావ్ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు

• తుంగతుర్తి సీఐ శ్రీనునాయక్

తుంగతుర్తి, మే 30 : పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్ షాపుల్లో నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తుంగతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనునాయక్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. ఆయన వెంట ఎస్‌ఐ ఏడుకొండలు, ఏఓ బాలకృష్ణ ఉన్నారు.

చింతలపాలెం : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ సైదిరెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలోని పలు విత్తనాలు, ఎరువుల దుకాణాల్ని పరిశీలించి మాట్లాడారు. రైతులకు అమ్మిన సరుకుకు రశీదులు తప్పకుండా అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ రియాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విత్తన తయారీలో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : హుజూర్‌నగర్ సీఐ

గరిడేపల్లి : విత్తన తయారీలో నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల విత్తన ప్రాసెసింగ్ యూనిట్‌లను మండల వ్యవసాయాధికారి డి.ప్రీతమ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. సరైన ప్యాకింగ్ లేకుండా విత్తనాలను అమ్మితే విత్తన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్‌ఐ సైదులు ఉన్నారు.

కొడుకు మృతిలో భర్తపై అనుమానం

• కేసు నమోదు

అర్వపల్లి, మే 30 : మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రావుల భిక్షం, కరుణ దంపతులు. వారికి అద్విక్ తేజ్ (5) అనే కుమారుడు ఉన్నాడు. కాగా ఈ నెల 20న అద్విక్ తేజ్ అకస్మాత్తుగా చనిపోయాడు. అదేరోజు అంత్యక్రియలు నిర్వహించారు. కాగా బాలుడి బట్టలు, ఇంట్లో తల్లి కరుణ రక్తపు మరకలు గుర్తించింది. భర్తను అడుగగా సరైన సమాధానం రాకపోవడంతో అనుమానం వచ్చి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దాంతో తాసీల్దార్ శ్రీనివాసులు పంచనామా చేయగా ఎస్‌ఐ యాకూబ్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ వైద్యుడిచే పోస్ట్‌మార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పూజారి మృతి

అర్వపల్లి, మే 30 : రెండు బైక్‌లు ఒకదానికొకటి ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో పూజారి మృతిచెందాడు. ఈ ఘటన అర్వపల్లి పోలీస్‌స్టేషన్ ఎదురుగా గురువారం రాత్రి జరిగింది. పర్సాయపల్లి గ్రామ పూజారి సైదులు (35) ప్రమాదంలో మృతి చెందగా అర్వపల్లికి చెందిన చెన్నబోయిన శ్రీను, మరో యువతి తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స కోసం 108లో సూర్యాపేటకు తరలించారు. సైదులుకు భార్య, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

'భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

గరిడేపల్లి, మే 30 : భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకపోవడంతో వారు సమస్యలను ఎదుర్కొంటురన్నారని, కావున ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. గతేడాది సాగర్ ఆయకట్టు పరిధిలో నీరురాని కారణంగా గ్రామాల్లో భవన నిర్మాణాలు చేపట్టకపోవడంతో కార్మికులకు పనులు దొరకడం లేదన్నారు. దాంతో వారి కుటుంబాలు గడవడమే కష్టతరంగా మారిందన్నారు. కావున ప్రభుత్వం వారి బాధలను అర్థం చేసుకుని పని కల్పించాలన్నారు.

కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ పోరాటం

• సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు

బొడ్రాయిబజార్ : జెండాను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు

బొడ్రాయిబజార్, మే 30 : సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడేది సీఐటీయూ అని ఆ సంఘం జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద అధ్యక్షుడు ఎం.రాంబాబు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు విద్య, వైద్యం ప్రైవేట్ చేయడం వల్ల కార్మికవర్గం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. హమాలీ, ట్రాన్స్‌పోర్టు కార్మికుల సంక్షేమ బోర్డు కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, వి.సాయికుమార్, సీడ బ్ల్యూసీ హమాలీ నాయకులు బాలరాజు, శ్యామ్, మున్సిపల్ యూనియన్ నాయకులు ఓగోటి దశరథ, శివ, మురళి, ప్రభుత్వ ఆస్పత్రి సెక్యూరిటీ విభాగం నాయకులు శ్రీనివాస్, నాగభూషణం, ప్రజా సంఘాల నాయకులు సట్టు యాదగిరి, వెంకట్‌రెడ్డి, వేల్పుల వెంకన్న, జె.నరసింహరావు, ధనియాకుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

మేళ్లచెరువు : సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్‌రావు, బాలు, అశోక్, నరసింహారావు, శ్రీను, జబ్బార్, సాంబయ్య, నాగు, వీరస్వామి, మస్తాన్ పాల్గొన్నారు.

చిల్పకుంట్ల పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సునిత

పాఠశాలల పనులు త్వరగా పూర్తి చేయాలి

• ఎంపీడీఓ సునిత

నూతనకల్, మే 30 : అమ్మ ఆదర్శ పాఠశాలలో జూన్ 5 నాటికి పనులను పూర్తి చేయాలని ఎంపీడీఓ సునిత అన్నారు. గురువారం మండలంలోని చిల్పకుంట్ల, వెంకేపల్లి గ్రామాల్లోని పాఠశాలలో చేపట్టిన పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వసతుల కల్పన కోసం తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, సుందరీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, పీఆర్ ఏఈ లావణ్య పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి తరలిస్తున్న పత్తి విత్తనాలు సీజ్

మోతె, మే 30 : మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామ శివారులో గల సింగిరేణి టోల్‌ప్లాజా వద్ద ఖమ్మం వైపు నుంచి వస్తున్న పత్తి విత్తనాల వాహనాన్ని గురువారం సీజ్ చేసినట్లు మోతె ఎస్‌ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రత్తి విత్తనాలు లోడు రాగా తనిఖీ చేయగా, అందులో మొత్తం 75 బ్యాగులు ఉండి, ఒక్కొక్క బ్యాగులో 40 ప్యాకెట్లు ఉన్నవి. ప్యాకెట్ మీద విష్ణు కాట్ బీటీ2 (ఎస్సీహెచ్ 378) కంపెనీ పేరు ఉన్నది. ఒక్కొక్క ప్యాకెట్ బరువు 475 గ్రాములు, మొత్తం ప్యాకెట్లు 3 వేలు ఉండి, 1,425 కేజీలుగా ఉన్నవి. వాటి మొత్తం విలువ రూ.25.92 లక్షలు. వేహికల్ డ్రైవర్ నాగార్జున ఏజెన్సీస్ పడమటి నర్సాపురం జూలూరుపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విచారించగా, నాగార్జున ఏజెన్సీస్ వారు కర్ణాటక రాష్ట్రం రాయచూరులోని శాతవాహన బయోసైంకేశ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 3 వేల ప్యాకెట్లు పత్తి విత్తనాలను ఆర్డర్ పెట్టగా 27న లోడు ఏజెన్సీస్‌కు వచ్చినట్లు తెలిపాడు. ఏజెన్సీస్ ఆర్డర్ ప్రకారం పత్తి విత్తనాలను పంపనందున టీఎస్ 28 టీబీ 2987లో అట్టి పత్తి విత్తనాలను లోడు చేసి తిరిగి పంపించారు. నాగార్జున ఏజెన్సీస్ లెటర్ ప్యాడ్ మీద విత్తనాల ప్యాకెట్లను రిటన్ చేస్తున్నట్లు రాసి పంపారు. ఇతర రాష్ట్రాల నుంచి పత్తి విత్తనాలు తెలంగాణాకు తరలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

నేటి నుంచి ఈటూరులో గంగాభవానీ జాతర

నాగారం, మే 30 : మండల పరిధిలోని ఈటూర్ గ్రామంలో గంగాభవానీ జాతర శుక్రవారం ప్రారంభం కానున్నది. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జూన్ 2 వరకు కొనసాగే గంగమ్మ తల్లి జాతర, కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు చేసినట్లు సంఘం పెద్దలు, గంగాభవానీ దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

మూతబడిన ప్రభుత్వ బడులను తెరువాలి

• సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ భద్రయ్య



రామలింగాపురంలో మాట్లాడుతున్న సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య

నూతనకల్, మే 30 : జూన్ 3వ తేది నుంచి జరుగబోయే బడిబాట కార్యక్రమంలో మూతబడిన ప్రభుత్వ బడులను తెరిపించి, ఉపాధ్యాయులతో విద్యార్థుల నమోదు ప్రక్రియను చేపట్టాలని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండలంలోని రామలింగాపురం, బద్యతండాలో మూతబడిన ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి గ్రామస్తుల నుంచి అభిప్రాయలను సేకరించారు. కార్యక్రమంలో వేదిక కో కన్వీనర్ రేపాక లింగయ్య, సభ్యులు చామకూరి నర్సయ్య, నారబోయిన వెంకట్‌యాదవ్, ఆవుల నాగరాజు, కోటయ్య, నాగేందర్, మాదవరెడ్డి, యోగనంద, ఆనందభాస్కర్, క్రాంతికుమార్, రాజశేఖర్, నకిరేకంటి వెంకన్న పాల్గొన్నారు.

నేరేడుచర్ల సొసైటీలో అందుబాటులో జీలుగ విత్తనాలు

నేరేడుచర్ల, మే 30 : వానకాలానికి సంబంధించి పచ్చిరొట్ట ఎరువుల కోసం కావాల్సిన జీలుగ విత్తనాలు నేరేడుచర్ల సొసైటీలో అందుబాటులో ఉన్నట్లు ఏఓ జావీద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 కేజీల జీలుగు విత్తనాల బ్యాగు రూ.1,116 ఉందని, కావాల్సిన రైతులు పట్టా పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.